


# కరపత్రం

SINCE 2014

బుధవారం మే 07 2025 | సంపుటి :0 | సంచిక :204 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4

# భారత్- బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఖరారు




దిల్లీ: భారత్, బ్రిటన్ మధ్య చరిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (%ఖీూా%) కుదిరింది. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో ఫోన్ సంభాషణ అనంతరం భారత ప్రధాని నరేంద్రమోదీ ఒప్పందంపై ప్రకటన చేశారు. బ్రిటన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో పాటు, సామాజిక భద్రతా ఒప్పందం ఖరారైనట్లు తెలిపారు. ఇరుదేశాల సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంలో ఈ ఒప్పందం ఓ మైలురాయిగా అభివర్ణించారు. దీనివల్ల రెండు దేశాలకూ లాభదాయకమన్నారు. స్టార్మర్ భారత్‌లో పర్యటన కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.

స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అంశంపై ఇరు దేశాల మధ్య మూడేళ్లుగా చర్చలు జరుగుతున్నాయి. బోరిస్ జాన్సన్ ప్రధానిగా ఉన్నప్పటి నుంచి ఇరు దేశాల మధ్య చర్చలు నడుస్తూ వచ్చాయి. స్వేచ్ఛా మార్కెట్, వాణిజ్య ఆంక్షల సడలించడం ద్వారా 2040 నాటికి ఇరు దేశాల వాణిజ్యాన్ని 25.5 బిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా దాదాపు 14 దఫాలుగా చర్చలు జరిగాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 20.36 బిలియన్ డాలర్లుగా ఉన్న ఇరు దేశాల వాణిజ్యం 2023-24 నాటికి 21.34 బిలియన్ డాలర్లకు పెరిగింది.



భారత్, బ్రిటన్ మధ్య చరిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో ఫోన్ సంభాషణ అనంతరం ఒప్పందం గురించి భారత ప్రధాని నరేంద్రమోదీ ప్రకటించారు.

2లో

# బిఆర్ఎస్ అభివృద్ధి గాలి బుడగ



- అప్పులు చేసి రాష్ట్రాన్ని అధోగతి చేశారు
- నాటి ఆర్టీసీ సమ్మెతో ఎంతమంది చనిపోయారు
- కెసిఆర్ నిర్వాకం వల్ల నెలకు 6వేల కోట్లు వడ్డీ కడుతున్నాం

2లో

# కాంగ్రెస్ ఖేల్ ఖతం.. దుకాణం బంద్

**ప్రభుత్వాన్ని నడిపే స్థితిలో లేని రేవంత్**

**ఆయన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమన్న బండి**



ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కాంగ్రెస్ చేతులెత్తేసిందని, సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. సిఎం రేవంత్ వ్యాఖ్యలతో ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ఖేల్ ఖతం, దుకాణ్ బంద్ అంటూ బండి సంజయ్ వ్యాఖ్యానించారు. పేజి 2లో

# ఆర్టీసీ సమ్మె వాయిదా



**ముగ్గురు ఐఎఎస్‌లతో కమిటీ**

**మంత్రి పొన్నంతో చర్చల అనంతరం జెఎసి వెల్లడి**

తెలంగాణలో ఆర్టీసి సమ్మె వాయిదా పడింది. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో జరిపిన చర్చలు సఫలం కావడంతో ఆర్టీసి కార్మిక సంఘాల నేతలు సమ్మెను వాయిదా వేస్తున్నట్లు- ప్రకటించారు. రేపటి నుంచి రాష్ట్రంలో సమ్మె చేయనున్నట్లు- కార్మిక సంఘాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చర్చలకు పిలుపునివ్వడంతో మంగళవారం తమ సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తో కార్మిక సంఘాల నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లారు. పలు సమస్యలపై చర్చించారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ.. సమ్మె ఆలోచన విరమించుకోవాలని కార్మిక సంఘాల నేతలకు విజ్ఞప్తి చేశారు. సమ్మెకు వెళ్లి ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని కోరారు.

పేజి 2లో



## రేవంత్ వ్యాఖ్యలు రాష్ట్ర భవిష్యత్‌కు శాపం: కేటీఆర్

ఉద్యోగ సంఘాల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు.

2లో



## ఆ మాటలు సీఎం ఆవేదనగా భావించాలి: మంత్రి శ్రీధర్‌బాబు

- ఉద్యోగ సంఘాల తీరుపై సీఎం రేవంత్‌రెడ్డి అసహనం వ్యక్తం చేస్తూ మాట్లాడిన అంశంపై విమర్శలు రావడంపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు.



2లో

## పన్నెండున్నరేళ్ల క్రితం కన్నీళ్లతో కోర్టు మెట్లు ఎక్కా: సబితా ఇంద్రారెడ్డి



2లో

- ఓబుళాపురం మైనింగ్ కేసులో తనను సీబీఐ కోర్టు నిర్దోషిగా ప్రకటించడంపై మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హర్షం వ్యక్తం

## ఒక వ్యక్తిని దోషిగా నిలబెట్టేందుకు తెలంగాణను దివాలా రాష్ట్రంగా చూపొద్దు: ఎంపీ ఈటల



2లో

# మెట్రో ఛార్జీల పెంపునకు రంగం సిద్ధం

**నష్టాల నుంచి అధిగమించేందుకు చర్యలు**

హైదరాబాద్,మే6(ఆర్ఎన్ఎ): హైదరాబాద్ మెట్రో రైలు ఛార్జీలను పెంచే అవకాశాలపై తాజాగా సంకేతాలు వెలువడ్డాయి. మెట్రో వర్గాల సమాచారం ప్రకారం, మే రెండో వారంలో సవరించిన టికెట్ రేట్లు అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం ఎల్ అండ్ టీ- గ్రూప్ ఛైర్మన్ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఆయన భారత్‌కు చేరిన తర్వాతే ఛార్జీల పెంపుపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో సంస్థ ఈ టారిఫ్ సవరణలతో వార్షికంగా అదనంగా రూ.150 కోట్ల వరకు ఆదాయం పొందాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. పేజి 2లో



# శ్రీ కోదండ రామ మందిరం అభివృద్ధికి కృషి చేస్తాం...



- ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి..



**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**
బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ శ్రీ కోదండ రామాలయం అభివృద్ధికి తోడ్పాటును అందిస్తామని మాజీ మంత్రి,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆలయ అభివృద్ధి కొరకు 10 లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. శ్రీ రామ మందిరం కమిటీ సభ్యులు నిర్మించిన వసతి గృహాలను మంగళవారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సందర్శించి, ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన రెండు అదనపు గదులను పూజ కార్యక్రమాలు చేసి ప్రారంభించారు. ముందుగా శ్రీ రామ మందిరంలో సీతా రాముల వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, ఏసీపీ శ్రీనివాస్, తహసీల్దార్ విఠల్, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, నాయకులు బిల్లా రామ్మోహన్, తూము శరత్ రెడ్డి, దామోదర్, నరేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మీర్ నజీర్ అలీ, ఆలయ కమిటీ ప్రతినిధులు వెంకటేశ్వర శర్మ, లక్ష్మణ్ గుప్తా, శంకర్ రామరాజు, గజానంద్, తదితరులు పాల్గొన్నారు.

## దొంచంద గ్రామానికి చెందిన మహిళ అదృశ్యం

**కబురు న్యూస్,కరపత్రం ప్రతినిధి**
మండలంలోని దొంచంద గ్రామానికి చెందిన గోలి అంకిత(24)అనే మహిళ ఈ నేల 5వ తేదీ నుండి కనబడుట లేదని ఏర్గట్ల ఎస్సై బి.రాము మంగళవారం వారం తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం,దొంచంద గ్రామానికి చెందిన గోలి అంకిత ఈ నేల ఐదవ తేది సాయంత్రం షాప్ కి వెళ్లి వస్తానని చెప్పి తిరిగి రాలేదని,తన ఆచూకీ దొరకటం లేదని అంకిత భర్త నరేష్ పిర్యాదు లో తెలిపారని,కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.



## పదిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం



**కబురు న్యూస్,కరపత్రం ప్రతినిధి**
ఇటీవల వెలువడిన పదవ తరగతి పరీక్ష పలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం,స్థానిక విడిసి సభ్యులు శాలువాలతో మంగళవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ జావీద్ మాట్లాడుతూ,తమ పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే గాకుండా తమ విద్యార్థులు కూల్సన్ భీ 538, 526 కొండూరు సుశాంత్ 526 మార్కులు సాధించి పాఠశాల పేరు నిలిచేలా చేసారని అన్నారు.విద్యార్థుల విజయాల వెనక ఉపాధ్యాయుల అంకితభావం,నిబద్ధత,విద్యార్థుల నిరంతర కృషి పాఠశాల స్థాయిని మరింతగా పెంచాయన్నారు.ప్రతి విద్యార్థి ఇలాగే చదువు ల్లో ప్రతిభ కనబరుస్తూ,బాగా చదివి ఉన్నత స్థాయి కి ఏదిగి,తల్లి దండ్రులకు,పాఠశాలకు,గ్రామం,ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో

## భారత్- బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఖరారు

మొదటిపేజీ తరువాయి
రాబోయే పదేళ్లలో దీన్ని 20 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఒప్పందంలో భాగంగా భారత్ నుంచి ఎగుమతయ్యే 99 శాతం ఉత్పత్తులకు జీరో టారిఫ్ వర్తిస్తుంది. అలాగే, బ్రిటన్ నుంచి భారత్‌కు దిగుమతయ్యే విస్కీపై సుంకం 150 శాతం నుంచి 75 శాతానికి తగ్గనుంది. నిర్దేశిత కోటా మేరకు ఆటోమొబైల్ దిగుమతుల సుంకం 100 శాతం నుంచి 10 శాతానికి తగ్గనుంది. వీటితో పాటు వైద్య పరికరాలు, అధునాతన మెషినరీ పరికరాలు, చాక్లెట్లు, బిస్కెట్లపై టారిఫ్‌లను భారత్ తగ్గించనుంది. అలాగే, సామాజిక భద్రత ఒప్పందంలో భాగంగా బ్రిటన్‌లో పనిచేసే భారతీయులు సోషల్ సెక్యూరిటీ ఫండ్స్ కింద రెట్టింపు చెల్లింపు చేయాల్సిన అవసరం తప్పుతుంది.

# బీఆర్ఎస్ అభివృద్ధి గాలి బుడగ

మొదటిపేజీ తరువాయి
గత ప్రభుత్వం కొన్ని వర్గాలకే కొమ్ముకాసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని మంత్రి సీతక్క విమర్శించారు. కేసీఆర్ అప్పు.. తెలంగాణ భవిష్యత్తుకు ముప్పుగా దాపురించిందన్నారు. కేసీఆర్ నిర్వాకం వల్ల నెలకు 6 వేల కోట్ల ప్రజాధనాన్ని అప్పుల చెల్లింపుల కోసం మళ్లించాల్సి వస్తోందని తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి సీతక్క , ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వీరు మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డిపై అనవసర వ్యాఖ్యలతో కేటీఆర్ తన అసహనాన్ని ప్రదర్శిస్తున్నారని మంత్రి సీతక్క మండిపడ్డారు. సత్తా ఉన్న నాయకుడు కేసీఆర్ అయితే.. పత్తా లేకుండా ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. సత్తా ఉంటే అసెంబ్లీకి వచ్చి సత్తా నిరూపించుకోవాలని హితవుపలికారు. ఉద్యోగుల పోరాటాన్ని వాడుకున్న చరిత్ర బీఆర్ఎస్‌దని అంటూ మండిపడ్డారు. 40 మంది ఆర్టీసీ కార్మికుల ఉసురు తీసింది మీరు కాదా? అని ప్రశ్నించారు. ఉపాధ్యాయ, ఉద్యోగ నాయకుల ఇంటి తలుపులు పగుల గొట్టింది ఎవరు కేటీఆర్ అని నిలదీశారు. ఎందరో ఉద్యమకారులను అవమానపరిచి బయటకు పంపిన చరిత్ర గులాబీ పార్టీదని మండిపడ్డారు. అప్పులు, అమ్మకాలు తప్ప బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి శూన్యమంటూ వ్యాఖ్యలు
చేశారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఒక గాలి బుడగ అని ఎన్నికల్లో ప్రజలే తేల్చారన్నారు. బీఆర్ఎస్ అప్పుల మూలంగా ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని.. అయినా ఎక్కడా సంక్షేమానికి లోటు లేకుండా చూస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. కేటీఆర్‌కు మైండ్ దొబ్బిందని ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి కూడా మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల గురించి సీఎం మాట్లాడారని.. కేటీఆర్‌కు మెడ, కాళ్ల నొప్పులు దెబ్బకే పోయాయంటూ ఎద్దేవా చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారన్నారు. సమ్మె చేయొద్దు.. రాష్ట్రం బాగు చేసుకుందాం అని సీఎం చెప్పారని.. గతం లో 52 రోజులు సమ్మె చేస్తే.. కేసీఆర్ ఒక్క రోజు బయటికి రాలేదని గుర్తు చేశారు. సమ్మె చేస్తున్న వారిని నానా బూతులు ఆ నాడు తిట్టిండని తెలిపారు. రేవంత్ లా సౌమ్యంగా ఎప్పుడు చెప్పలేదన్నారు. ఆ రోజుల్లో సమ్మె చేస్తే ఉద్యోగ సంఘాల్లో శ్రీనివాస్ గౌడ్‌ను ఎమ్మెల్యే చేశారన్నారు. ఉద్యోగ సంఘం నేతలను మాట్లాడకుండా చేశారని మండిపడ్డారు. మిగులు రాష్ట్రాన్ని ఇస్తే 8 లక్షల కోట్ల అప్పులు చేశారన్నారు. వాస్తవ పరిస్థితులు చెప్పే ప్రయత్నం సీఎం చేశారని చెప్పుకొచ్చారు. ఎన్నడూ కేటీఆర్ ఊరికే లేరని.. ప్రతీరోజు తప్పుడు ప్రచారమే చేశారని ఫైర్ అయ్యారు. తెలంగాణలో బిల్లులు రావడం లేదని.. అవన్నీ ఆ నాడు కేసీఆర్ పెట్టి పోయారన్నారు. మిగులు రాష్ట్రం ఇస్తే అప్పుల రాష్ట్రం చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో దోచుకున్నదే కాకుండా.. మళ్ళీ వచ్చే వాళ్లు పరిపాలన చేయకుండా చేశారన్నారు. 'తెలంగాణ ప్రజలకు లెక్కలు తెలీవని అనుకుంటు-న్నావా కేటీ-ఆర్... మీ హయాంలో ఒకటో తారీకు జీతాలు ఇచ్చిన దాఖలాలు ఉన్నాయా. లక్ష 50 వేల కోట్లు- అప్పు కట్టాము. మిస్ వరల్డ్‌కు ఖర్చు రూ.250 కోట్లు- కాదు.. రూ.27 కోట్లే. కేటీ-ఆర్.. దోపిడీలో భాగస్వామి. తప్పుడు లెక్కలు చెప్పడం భావ్యం కాదు. మీరు దోచుకున్నంత దేశంలో ఎవరూ దోచుకోలేదు. కేటీ-ఆర్‌కు సిగ్గు శరం లేదు. కాళేశ్వరంలో ఓ అధికారి జైలుకి వెళ్ళాడు. మీరు చెప్తేనే కరెక్ట్ అనేది దుర్మార్గపు ఆలోచన. నీ పగటి కలలు నెరవేరవు. రేపటికి రేపు సీఎం కుర్చీలో కేటీఆర్ కూర్చోలేడు' అంటూ వ్యాఖ్యలు చేశారు. దళితులకు మూడు ఎకరాలు ఎందుకు ఇవ్వలేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగో లేకున్నా సీఎం 21 వేల కోట్ల రుణమాఫీ చేసిండు. రుణమాఫీ చేసినందుకు రాహుల్ క్షమాపణ చెప్పాలా. మేనిఫెస్టో గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు లేదు. ఆర్టీసీ సమ్మె 52 రోజులు జరిగితే ఎందుకు మాట్లాడలేదు. రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఇల్లు వద్ద పార్కింగ్ లేక ఇబ్బంది పడుతున్నారు. కేటీఆర్ చెప్పిన 2000 ఎకరాలు తీసుకురావాలి. ఆ 2000 ఎకరాలు బయటపెట్టాలి. పిట్ట కథలు చెబుతుండు. చెల్లెను బయటకు పంపాలి.. బావను పడుకోబెట్టాలి అని చూస్తుండు. సీఎం ప్రజల సమస్యలు పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తుండు. కేసీఆర్ చెప్పిందే చెప్పి వన్ మ్యాన్ షో చేసిండు. దెబ్బ తాకి మెదడు దొబ్బిన కేటీఆర్ మాటలు నమ్మొద్దని ఎంపీ చామల కిరణ్ స్పష్టం చేశారు.

## మెట్రో ఛార్జీల పెంపునకు రంగం సిద్ధం

మొదటిపేజీ తరువాయి
ఛార్జీలు పెంచే అంశంపై ఇప్పటికే సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖల ద్వారా సమాచారం ఇచ్చింది. ప్రస్తుతం మెట్రోలో కనిష్ఠ టికెట్ ఛార్జీ రూ.10 కాగా, గరిష్ఠ ఛార్జీ రూ.60గా ఉంది. ఈ గరిష్ఠ ధరను రూ.75 వరకు పెంచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇటీవలి నివేదికల ప్రకారం, మెట్రో రైలు సేవలతో పాటు ప్రకటనలు, షాపింగ్ మాల్స్ అద్దె లాంటి ఇతర మార్గాల ద్వారా మెట్రో సంస్థ ఏటా సుమారు రూ.1500 కోట్ల ఆదాయాన్ని నమోదు చేస్తోంది. అయితే మెట్రో నిర్వహణ, ఉద్యోగుల జీతాలు, బ్యాంకు రుణాల వడ్డీలు వంటి ఖర్చులతో కలిపి సంస్థకు వార్షికంగా సుమారు రూ.2000 కోట్ల వ్యయం జరుగుతోందని వర్గాలు తెలిపాయి.

## ఒక వ్యక్తిని దోషిగా నిలబెట్టేందుకు తెలంగాణను దివాలా రాష్ట్రంగా చూపొద్దు: ఎంపీ ఈటల

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: తెలంగాణ ఎన్నడూ పేద రాష్ట్రం కాదని.. నాయకులు వెనుకబడేసిన ప్రాంతమని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వమే ఈ ప్రాంతంలో రైల్వే, విద్యుత్, టెలిఫోన్ సౌకర్యాలు ఉన్నాయని చెప్పారు. ఒక వ్యక్తిని, ఒక పార్టీని దోషిగా నిలబెట్టేందుకు తెలంగాణను దివాలా రాష్ట్రంగా చూపొద్దన్నారు. సోమవారం ఓ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల నేపథ్యంలో ఈటల ఈ విధంగా స్పందించారు.
నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "తెలంగాణ దివాలా తీసిన రాష్ట్రమని సీఎం రేవంత్ పేర్కొనడం సరికాదు. ధాన్యం దిగుబడి, జీఎస్‌డీపీ, వృద్ధిరేటు, అత్యధిక బడ్జెట్‌స్థాయి వంటి అంశాల్లో అగ్రస్థానంలో ఉంది. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని సీఎం ధ్వంసం చేస్తున్నారు. కొత్త రాష్ట్రమే అయినా తడబాటు లేకుండా గొప్పగా పురోగమిస్తున్నామని గతంలోనే చెప్పాను. 2014లోనే తెలంగాణ సొంత పన్నుల ఆదాయం రూ.29వేల కోట్లు. ఏటా రూ.5వేల కోట్ల నుంచి రూ.10వేల కోట్ల ఆదాయం పెరిగేది. 2023-24లో రూ.1.19లక్షల కోట్ల ఆదాయం రాష్ట్రానికి వచ్చింది. పన్నేతర ఆదాయం కూడా 2014లోనే రూ.6వేల కోట్లు.. 2023-24లో రూ.20వేల కోట్లు ఉంది. కేంద్రం పంపిణీ చేసే పన్నుల ఆదాయం కూడా క్రమంగా పెరుగుతోంది" అని ఈటల రాజేందర్ వివరించారు.

## రేవంత్ వ్యాఖ్యలు రాష్ట్ర భవిష్యత్‌కు శాపం: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: ఉద్యోగ సంఘాల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. సీఎం వ్యాఖ్యలు రాష్ట్ర భవిష్యత్‌కు శాపంగా మారాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.



"భారాస పార్టీని, మమ్మల్ని ఎన్ని తిట్టినా భరించాం.. భరిస్తాం. తెలంగాణ ప్రతిష్ఠ దెబ్బతినేలా సీఎం మాట్లాడితే సహించేది లేదు. రేవంత్‌రెడ్డి అత్యంత అసమర్థ, దక్షతలేని సీఎం అని నిన్నటి వ్యాఖ్యలతో తేలిపోయింది. దిల్లీ పార్టీలను నమ్మొద్దని ప్రజలకు కేసీఆర్ చిలుకకు చెప్పినట్లు చెప్పారు. ఎన్నికలప్పుడు కేసీఆర్ చెప్పిన మాటలు నేడు అక్షరసత్యాలయ్యాయి. పరిపాలన చేతగాదని.. సీఎం రేవంత్‌రెడ్డి కాడి కిందపడేశారు" అని కేటీఆర్ విమర్శించారు.

# ఆర్టీసీ సమ్మె వాయిదా

మొదటిపేజీ తరువాయి
ఇప్పుడిప్పుడే సంస్థ కోలుకుంటుందని.. సమ్మె చేస్తే నష్టం జరుగు తుందని చెప్పారు. కార్మికుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్తామని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. త్వరలోనే కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మంత్రి చెప్పడంతో తాత్కాలికంగా సమ్మెను వాయిదా వేస్తున్నట్లు కార్మిక సంఘాల నేతలు వెల్లడించారు. నేటి నుంచి సమ్మె చేయాలని నిశ్చయించుకున్న ఆర్టీసీ జేఏసీ నాయకులతో రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ జరిపిన చర్చలు సఫలమయ్యాయి. జేఏసీ నేతల డిమాండ్లను సమ్మతి తెలపడంతో ప్రస్తుతానికి సమ్మె విరమించుకున్నట్లు వారు ప్రకటించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ముగ్గురు ఐఏఎస్ అధికారులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో లోకేశ్ కుమార్, కృష్ణభాస్కర్, నవీన్ మిత్తల్ ఉంటారు. కమిటీ- ఉద్యోగ సంఘాలతో చర్చించి వారంలోగా పరిష్కారం చూపాలని సర్కార్ ఆదేశాలిచ్చింది. తమ డిమాండ్లను తీర్చకపోతే ఈ నెల మే 7వ తేదీ నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టీసీ జేఏసీ నేతలు ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో వెంటనే ఆర్టీసీ యాజమాన్యం ఉద్యోగులకు బహిరంగ లేఖ రాసింది. ఇప్పుడిప్పుడే ఆర్థికంగా పుంజుకుంటు-న్న ఆర్టీసీని సమ్మె ద్వారా దెబ్బతీయవద్దని కోరింది. అలా కాకుండా మొండిగా సమ్మెకు దిగితే మాత్రం కఠిన చర్యలు తప్పవని కూడా హెచ్చరించింది. ఎస్మా చట్టం ప్రకారం ఆర్టీసీలో సమ్మెలు చేయడం నిషేధం. ఇదిలా ఉంటే, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ఉద్యోగులతో జరిపిన చర్చలు విజయవంతమయ్యాయి. తమ డిమాండ్లకు మంత్రి సానుకూలంగా స్పందించడంతో ఉద్యోగ సంఘాలు సమ్మెను వాయిదా వేసుకున్నాయి. ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె వాయిదా వేస్తున్నట్లు- సచివాలయం మీడియా పాయింట్ వద్ద వెల్లడించారు. ప్రభుత్వంతో సుధీర్ఘంగా జరిపిన చర్చలు సఫలమయ్యామని ప్రకటించారు. పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాం, సీపీఐ ఎమ్మెల్యే సాంబశివరావులతో అనేక అంశాలపై చర్చించినట్లు- పేర్కొన్నారు. ఆర్టీసీ యూనియన్ లపై ఆంక్షల తొలగింపు, అన్ని కేటగిరీల్లో ఖాళీ భర్తీ, గుర్తింపు ఎన్నికల నిర్వహణ, కారుణ్య నియామకాలు , ఉద్యోగ భద్రతపై సర్క్యులర్, నేరుగా ఆర్టీసీకే ఎలక్ట్రిక్ బస్సులు, 2025 నుంచి రి-టైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ చెల్లింపులు, 2017లో రిటైర్ అయిన వారికి వేతన సవరణ ప్రకారం బెనిఫిట్స్ వంటి డిమాండ్లపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు- తెలిపారు. అలాగే 2019 లో సమ్మె కాలంలో ఉద్యోగులపై వేసిన పోలీస్ కేసులను మాఫీ, ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికుల విలీనం చేయాలని కోరినట్లు- వెల్లడించారు. తమ అని డిమాండ్లను విడతల వారీగా పరిష్కరిస్తామని సర్కార్ హామీ ఇచ్చిందని
పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ఖేల్ ఖతం.. దుకాణం బంద్

మొదటిపేజీ తరువాయి
సీఎం స్వయంగా చేసిన వ్యాఖ్యలే వారి వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో రైతులకు ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలేశారని బండి సంజయ్ ధ్వజమెత్తారు. వృద్ధులకు రూ.4 వేల పింఛన్, మహిళలకు నెలనెలా రూ.2,500, తులం బంగారం వంటి హామీలు
నేరవేర్చని ప్రభుత్వం, నిరుద్యోగులకు వాగ్దానం చేసిన రూ.4,000 భృతి కూడా ఇవ్వడం లేదన్నారు. అంతేకాదు, విద్యార్థులకు హామీగా చెప్పిన రూ.5 లక్షల భరోసా కార్డు ఇప్పుడు లేదన్నట్టే తేలిందని విమర్శించారు.సంవిధాన్ చూపిస్తూ రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ బండి సంజయ్, ఆయన వాటికి సమాధానం చెప్పక తప్పదన్నారు. రేపటి నుంచి కాంగ్రెస్ మంత్రులను, ఎమ్మెల్యేలను ప్రజల మధ్య నిలదీస్తామని హెచ్చరించారు. రాజీవ్ రహదారి నిర్మాణం, నాణ్యతపై వస్తున్న విమర్శలపై కూడా బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. ఈ రహదారిని కాంగ్రెస్ ప్రభుత్వం నాగుపాముల్లా వంకరటింకరగా నిర్మించిందని, కమీషన్లకు కక్కుర్తిపడి నాసిరకం పనులు చేయించిందని ఆరోపించారు. ఇకపై 2035 వరకు కాంట్రాక్టర్‌తో ఒప్పందం కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిందని గుర్తు చేశారు. ఈ సమస్యను పరిష్కరించి, 6 లేన్ జాతీయ రహదారిగా విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 2022లోనే ప్రతిపాదనలు చేసిన విషయాన్ని సంజయ్ స్పష్టం చేశారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్ పార్టీ డ్రామాలు ఆడుతోందని బండి సంజయ్ విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డకు కూడా కేంద్ర మంత్రి గడ్కరీ ఇదే విషయాన్ని స్పష్టంగా చెప్పినట్టు- గుర్తుచేశారు. లేఖల పేరుతో కేంద్రంపై బురద చల్లడాన్ని తీవ్రంగా ఖండించారు. సీఎం వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు, మంత్రులు కూడా స్పష్టత ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రే రాష్ట్రం దివాలా తీసిందని పేర్కొనడం సిగ్గుచేటని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ప్రభుత్వ పెద్దగా ప్రజల్లో ధైర్యం నింపాల్సిందిపోయి అధైర్యాన్ని నూరిపోస్తూ రాష్ట్రం పరువు తీస్తున్నారని ధ్వజమెత్తారు. కరీంనగర్‌లో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం నడపలేమనే స్థితిలో కాంగ్రెస్ ఉందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసే అడ్డగోలు హామీలు ఇచ్చారని.. ఇప్పుడు ఆరు గ్యారంటీలు అమలు చేయలేమని చేతులెత్తేశారని విమర్శించారు. కేంద్రమంత్రులు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని సీఎం చెప్పడం పచ్చి అబద్ధమన్నారు. ఎన్నికల్లో హామీలిచ్చిన రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ ఇప్పుడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను వదిలిపెట్టబోమని హెచ్చరించారు.

## ఆ మాటలు సీఎం ఆవేదనగా భావించాలి: మంత్రి శ్రీధర్‌బాబు

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: ఉద్యోగ సంఘాల తీరుపై సీఎం రేవంత్‌రెడ్డి అసహనం వ్యక్తం చేస్తూ మాట్లాడిన అంశంపై విమర్శలు రావడంతో మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. తమ ముఖ్యమంత్రి ముక్కుసూటిగా మాట్లాడారని, ఆయన మాటల్ని ఆవేదనగానే భావించాలని చెప్పారు. మీడియాతో మంత్రి శ్రీధర్‌బాబు వివిధ అంశాలపై మాట్లాడారు. "భాజపా నాయకులు పదవి దిగిపోవాలని అంటున్నారు. పహల్గాం ఘటనకు బాధ్యత వహించి భాజపా నేతలే పదవి నుంచి తప్పుకోవాలి. ఉద్యోగుల డిమాండ్లు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తాం. హామీలు ఇచ్చేప్పుడే అన్ని అంచనాలు వేసుకొని ఇచ్చాం. ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ విషయంలో కక్ష సాధింపు లేదు. అధికారులు కొన్ని నియమ నిబంధనలు అనుసరించాల్సిందే. అందాల పోటీలకు, ఉద్యోగ సమస్యలకు లింక్ పెట్టొద్దు. రాష్ట్ర ప్రతిష్ఠతను ప్రపంచస్థాయిలో పెంచేందుకే ఈ పోటీలు నిర్వహిస్తున్నాం" అని అన్నారు.

## పన్నెండున్నరేళ్ల క్రితం కన్నీళ్లతో కోర్టు మెట్లు ఎక్కా: సబితా ఇంద్రారెడ్డి


మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: ఓబుళాపురం మైనింగ్ కేసులో తనను సీబీఐ కోర్టు నిర్దోషిగా ప్రకటించడంపై మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తనను నిర్దోషిగా ప్రకటించిన న్యాయ వ్యవస్థకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కేసు విషయంలో పన్నెండున్నరేళ్ల క్రితం కన్నీళ్లతో కోర్టు మెట్లు ఎక్కానని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు. ఎన్ని అపవాదులు వచ్చినా తన నియోజకవర్గ ప్రజలు మాత్రం తనకు అండగా నిలిచారన్నారు. ఈ తీర్పు అనంతరం ఆమె కోర్టు వద్ద మీడియాతో మాట్లాడుతూ.. "ఏ తప్పూ చేయకపోయినా ఈ కేసులో నన్ను చేర్చడంపై

# సుప్రీం కోర్టు స్వ పర భేదం పాటిస్తున్నదా!

- బోయిని సత్యనారాయణ, అడ్వకేట్

- శాసనసభ, పార్లమెంటు బిల్లులను గవర్నర్లు రాష్ట్రపతి మూడు నెలల్లోగా తేల్చకపోతే ఆమోదించినట్టుగానే భావించాలని సుప్రీంకోర్టు తీర్పు వెలవరించింది

- మరి వాదనలు ముగిసి తీర్పులు రిజర్వ్ చేసి సంవత్సరాల తరబడి తేల్చకుండా పిటీషనర్లను ఎదురుచూపులకు గురి చేస్తే, ఆయా కేసుల్లో పిటిషనర్ల విన్నపము ఆమోదించినట్టుగా భావించే వెసులుబాటు సుప్రీంకోర్టు కలగజేస్తుందా!


హైకోర్టులు తీర్పులు రిజర్వులో ఉంచేస్తున్నాయి

- ఇది ఆందోళనకరమైన పరిణామం
- దీన్ని అనుమతించబోం
- సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం

ఈనాడు, దిల్లీ: తీర్పులు వెల్లడించడంలో వివిధ హైకోర్టుల్లో జరుగుతున్న జాప్యంపై సోమవారం సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. 2025 జనవరి 31కి ముందు జడ్జిమెంట్ రిజర్వులో ఉంచి.. ఇంకా తుది తీర్పు వెల్లడించని కేసుల వివరాలను 4 వారాల్లోపు సమర్పించాలని అన్ని హైకోర్టులను ఆదేశించింది. తమ కేసులో జడ్జిమెంట్ రిజర్వు చేసి 2,3 ఏళ్లవుతున్నా తుది తీర్పును ఇంకా ప్రకటించలేదని నలుగురు దోషులు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌ల ధర్మాసనం ఈ ఉత్తర్వులను జారీ చేసింది. "నిజాయతీగా చెబుతున్నాం. ఇది ఆందోళనకరమైన విషయం. ఎందుకిలా జరుగుతుందో.. పరిస్థితులేంటో మాకు తెలియవు. కానీ వీటిపై కచ్చితంగా మార్గదర్శకాలు జారీ చేస్తాం. ఇలా జరగడాన్ని మాత్రం అనుమతించబోం" అని ధర్మాసనం పేర్కొంది. ఈ కేసులో సుప్రీంకోర్టు నోటీసు ఇచ్చిన తర్వాత 75 క్రిమినల్ అప్పీళ్లపై ఒక వారంలోనే ఝార్ఖండ్ హైకోర్టు తీర్పులు వెలువరించిందంటూ ఓ ఆంగ్ల పత్రిక ప్రచురించిన కథనాన్ని ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంది. ఆ 75 క్రిమినల్ అప్పీళ్లపై వివరాలను సమర్పించాలని హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు నోటీసులు జారీ చేసింది. జడ్జిమెంట్ పెండింగులో ఉంచిన తేదీ, తీర్పు ప్రకటించిన తేదీ.. తదితర వివరాలు అందులో స్పష్టంగా పేర్కొనాలని తెలిపింది.

చట్టం న్యాయం కనిపించని బ్రహ్మ పదార్థంగా మారింది. కనిపించని దేవుడిని బ్రహ్మ పదార్థం అని పిలుస్తారు. కనిపించని దేవుడిలాగా న్యాయం కూడా కనిపించకుండా ఒక బ్రహ్మ పదార్థంగా మారిందేమోనని అనుమానం అందరిలో ఒక ప్రశ్న లాగా మెదలుతున్నది. తమిళనాడు శాసనసభ ఆమోదించి పంపిన బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ తన వద్ద ఉంచుకొని అనుమతించకుండా కాలయాపన చేసి, చివరికి భారత రాష్ట్రపతి వద్దకు పంపించాడు. రాష్ట్రపతి కార్యాలయము ఏ విషయము తేల్చకుండా బిల్లులను తొక్కి పెట్టిందని, ఈ విషయంలో సుప్రీంకోర్టు జోక్యాన్ని కోరుతూ తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం అప్పీలు చేసుకున్నది. ఈ అప్పీలుపై విచారణ చేసిన సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ మూడు నెలల్లోగా శాసనసభ బిల్లులను గవర్నర్ గాని రాష్ట్రపతి గాని ఆమోదించని ఎడల, ఆ బిల్లులు ఆమోదం పొందినట్టుగా భావించాలని ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలకు నిర్ణయాధికారము దఖలు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పు విలువరించింది. ఈ తీర్పుపై న్యాయ కోవిధుల్లో, రాజకీయ వర్గాల్లో, న్యాయవ్యవస్థలో, సామాన్య ప్రజా బాహుళ్యంలో చర్చకు కారణమైంది. ఈ డివిజన్ బెంచ్ తీర్పు ఒక కొత్త రాజ్యాంగ సంక్షోభాన్ని సృష్టించింది. త్రివిధ దళాలకు అధిపతి, ప్రభుత్వానికి అధినేతగా రాజ్యాంగ ప్రతినిధిగా భారత రాజ్యాంగం రాష్ట్రపతికి కల్పించిన సర్వాధికార హక్కుల పై సుప్రీంకోర్టు ఒక ప్రశ్నను లేవనెత్తింది. ఇదే సుప్రీంకోర్టు తన న్యాయవ్యవస్థలో జరుగుతున్న లోపాలను చూసి చూడనట్లు వదిలేయడం సామాన్య మానవులకు అంతు పట్టడం లేదు. నిన్న, మనదేశంలోని అన్ని మీడియాలలో సుప్రీంకోర్టు వ్యక్తం చేసిన ఒక అభిప్రాయము న్యాయవ్యవస్థ మీద ఒక అనుమానాస్పద వైఖరికి కారణమైంది. కక్షిదారులు లేదా పిటిషనర్లు తమ కేసుల్లో వచ్చిన తీర్పులపై హైకోర్టులో అప్పీలు చేసుకుంటే వాదనలు విన్న హైకోర్టులు, ఆ కేసుల్లో తీర్పును రిజర్వ్ లో పెట్టి సంవత్సరాలకు సంవత్సరాలు తొక్కి పెట్టడంతో పిటిషనర్లు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. రెండు మూడు సంవత్సరాలు అయినా తీర్పు విలువరించకుండా కాలయాపన చేస్తున్న హైకోర్టుల వైఖరిపై కేవలం అసంతోషాన్ని, అసంతృప్తిని మాత్రమే వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు పిటిషనర్లకు ఎలాంటి న్యాయం చేయలేకపోయింది. ఇలా దేశంలోని అన్ని కోర్టుల్లో రిజర్వు తీర్పులు ఎన్ని పెండింగ్ లో ఉన్నాయో తెలుపవలసిందిగా ఆదేశాలు మాత్రం జారీ చేసింది. కానీ సంబంధిత పిటిషన్ పై ఎలాంటి సంతృప్తికర ఆదేశాన్ని తీర్పును సుప్రీంకోర్టు వెలువరించలేదు. హైకోర్టుల కాల యాపన పై అసంతృప్తిని మాత్రమే వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు, ఏకంగా రాష్ట్రపతి కాలయాపనాపై ఇచ్చిన తీర్పును అందరూ పోల్చి చూస్తున్నారు. మార్చి 15 వ తేదీన ఢిల్లీ హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేస్తున్న శ్రీ యోగేంద్ర వర్మ గారి ఇంటిలో లభించిన కోట్లాది రూపాయల గురించి కనీసం కేసు కూడా నమోదు చేయించలేని సుప్రీం కోర్టు వైఖరి జనంలో ఒక ప్రశ్నగా మిగిలిపోయి ఉన్నది. ఐదువేల రూపాయలు లంచంగా తీసుకున్నా లేదా ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నా అవినీతి నిరోధక శాఖ, ఆదాయ శాఖ, వీలైతే ఈ.డి లు మూకుమ్మడి దాడులు చేసి సంబంధిత వ్యక్తులను, అధికారులను అరెస్టు చేస్తే, జైలుకు పంపే కోర్టులు ఈ న్యాయమూర్తి పై ఎలాంటి విచారణ గాని ఎలాంటి కేసు గాని నమోదు చేయకపోవడం ఏమిటని జనం బహిరంగం గానే చర్చలు చేసుకుంటున్నారు, నిరసనలు కూడా వ్యక్తం చేసారు. ఆగమేఘాల మీద తమిళనాడు ప్రభుత్వ పిటిషన్ పై రాజ్యాంగ ప్రతినిధులైన గవర్నర్, రాష్ట్రపతి లకు వ్యతిరేకంగా ఏప్రిల్ 8 వ తేదీన తీర్పు ఇవ్వగలిగిన సుప్రీం కోర్టు, తమ న్యాయ వ్యవస్థలో భాగమైన ఒక హైకోర్టు జడ్జ్ అవినీతి సొమ్ము పై ఎలాంటి ఆదేశాలు గాని చర్యలు గాని తీసుకోకపోవడం సుప్రీం కోర్టు స్వ పర భేదాన్ని పట్టి చూపుతున్నది. పిటిషనర్ల అభ్యర్థనలపై సంవత్సరాల తరబడి తీర్పు వెలువరించని హైకోర్టుల ఉదాసీన వైఖరి, ఆయా కోర్టుల కాలయాపన పట్ల నిర్దిష్ట ఆదేశాలు జారీ చేయలేని సుప్రీం కోర్టు వైఖరి జనం స్మృతి లో కదలాడుతున్న అంశం. కింది కోర్టులో జరిగిన న్యాయ నిర్ణయాన్ని హైకోర్టులో సవాలు చేసి సంవత్సరాలు తరబడి తీర్పు కొరకై ఎదురు చూసే పిటిషనర్లు విసిగిపోయి సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే కేవలం అసంతృప్తిని మాత్రమే వ్యక్తం చేసి చేతులు దులుపుకున్న తీరు నిన్న లోకం స్పష్టంగా గమనించింది. సుప్రీంకోర్టు తమ న్యాయ వ్యవస్థలోని లోపాలను కప్పిపుచ్చుకుంటూ ఉదాసీనంగా వ్యవహరిస్తూ ఇతర శాఖలపై మరియు రాజ్యాంగ శక్తులపై నిస్సంకోచంగా తీర్పులు వెలువరిస్తున్న తీరు సామాన్య పౌరునిలో ప్రశ్నలు లేవనెత్తుతున్నది. కోర్టుల్లో న్యాయమూర్తుల నియామకం కొలీజియం ఇష్టాను సారంగా చేసుకోవడం, దానిపైన ఎవరి ఆజమాయిషీ లేకపోవడం న్యాయవ్యవస్థ రాజ్యాంగాతీత ధోరణికి ప్రతిరూపమా అన్న సంశయం సహేతుకమే. ప్రజల కొరకు శాసనసభలలో, పార్లమెంటులో రూపొందించిన బిల్లులకు ఆమోదం తెలపకపోవడం సుప్రీం కోర్టుకు అభ్యంతరకరంగా తోచినప్పుడు, ఆ ప్రజలకే కోర్టుల్లో న్యాయం అందక సంవత్సరాల తరబడి నిరీక్షణకు గురి చేస్తున్న న్యాయవ్యవస్థ పట్ల సుప్రీం కోర్టు తన క్రింది కోర్టుల పట్ల పక్షపాత ప్రేమ చూపడము అభిలషనీయం కాదని ప్రజాభిప్రాయంగా వినిపిస్తున్నది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల ఆలోచనకు, విమర్శకు సుప్రీం కోర్టు వైఖరి ఒక ముడి సరుకుగా మారింది. మహనీయుడు దివంగత శ్రీ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగంలోని మౌలిక విషయాలను తమ ఇష్టానుసారంగా ఎవరికి వారు వ్యాఖ్యానించుకోవడం కూడా ఒక చర్చకు దారి తీసింది.

- శాసనసభ తీర్మానాలు తొక్కిపెట్టే అధికారం రాజ్యాంగ ప్రతినిధులు గవర్నర్లు, రాష్ట్రపతికి లేనప్పుడు, పిటీషనర్ల అభ్యర్ధనలను తొక్కిపెట్టే అధికారం కోర్టులకు ఉండవచ్చా?

ప్రతి విషయాన్ని ప్రశ్నించే అధికారం ప్రతి భారతీయుడికి మన రాజ్యాంగం కల్పించింది. న్యాయ వ్యవస్థ పని తీరును కూడా ప్రశ్నించే అధికారం హక్కు కూడా ప్రతి పౌరునికి ఉంటుంది. ప్రపంచంలోనే అత్యుత్తమ భారత రాజ్యాంగం లోని మూలభావాన్ని అమలు చేసే ఉత్తమ వ్యక్తిత్వాల కొరకు ప్రజలు ఎదురుచూస్తున్నారు. సాంకేతిక విషయాలను అధిగమించి రాజ్యాంగ మూలభావాన్ని ప్రస్ఫుటంగా అమలు చేసే పాలనా వ్యవస్థ తీరు, శాసన వ్యవస్థ తీరు, న్యాయ వ్యవస్థ తీరు ఇప్పుడు మన దేశానికి అత్యావశ్యకము.


బోయిని సత్యనారాయణ
న్యాయవాది
# +91 98486 10833

# మ్యాకల మూర్తి అస్తమయం, మెట్టుపల్లిలో విషాదం

- మారంపల్లి శ్రీనివాస్, న్యాయవాది
-మే 5 రోజున మెట్టుపల్లికి చెందిన ఇద్దరు సీనియర్ బిజెపి నాయకుల అస్తమయం

- మెట్టుపల్లి లో సీనియర్ బిజెపి కార్యకర్త బాజోజి భాస్కర్, మ్యాకల మూర్తి చనిపోయిన రోజు ఒక్కటే, సంవత్సరం వేరు

మెట్టుపల్లి లో మ్యాకల మూర్తి గా ప్రసిద్ధుడైన శ్రీ మ్యాకల ధర్మరాజు మే నెల 5 వ తేదీ, సోమవారం రోజున మెట్టుపల్లి లో అకాల మరణం చెందారు.
**మూర్తి గారికి భార్య ఒక కొడుకు ఇద్దరు కూతుళ్లు.**
మెట్టుపల్లి లో రియల్ ఎస్టేట్ వ్యాపారిగా శ్రీ మూర్తి గారు సుపరిచితుడు.
భారతీయ జనతా పార్టీ నాయకుడిగా మెట్టుపల్లి లో, నియోజకవర్గంలో మూర్తి ప్రసిద్ధుడు.
**భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకుడిగా పాత తరంలో ప్రముఖుడు.**
మే నెల 5వ తేదీన మెట్టుపల్లి లోని తన స్వగృహంలో ఆకస్మిక గుండెపోటుతో రాత్రి 11 గంటలకు మూర్తి మరణించాడు. మూర్తి మృతి పట్ల కుటుంబ సభ్యుల తో పాటు బంధువులు స్నేహితులు తనను అభిమానించేవారు మంగళవారం మెట్టుపల్లి లో జరిగిన అంత్యక్రియలకు హాజరయ్యారు.
**- మెట్టుపల్లి కి చెందిన ఇద్దరు ప్రముఖ బిజెపి నాయకులు మరణం ఒకేరోజున సంభవించడం**




**కాకతాళీయం**
మెట్టుపల్లి కి చెందిన ప్రముఖ న్యాయవాది సీనియర్ బిజెపి నాయకుడు శ్రీ బాజోజి భాస్కర్ కూడా మే నెల 5వ తేదీ 2021 సంవత్సరంలో కరోనా సమయంలో మరణించాడు. శ్రీ బాజోజి భాస్కర్ మరియు శ్రీ మ్యాకల మూర్తి ఇద్దరు చిరకాల స్నేహితులు. భారతీయ జనతా పార్టీ బలోపేతానికి నిరంతరం పనిచేసిన నాయకులు. మ్యాకల మూర్తి మరియు బాజోజి భాస్కర్ మరణించిన సంవత్సరాలు వేరు అయినప్పటికీ, మరణించిన తేదీ నెల ఒకటే కావడంతో మెట్టుపల్లి ప్రాంతంలో బిజెపి కార్యకర్తలు మెట్టుపల్లి ప్రజలు మే 5వ తేదీని ఒక విషాద దినంగా భావిస్తున్నారు. శ్రీ మూర్తి గారు మెట్టుపల్లి నుండి ఎంపీటీసీగా ఒక పర్యాయము తన సేవలు అందించాడు. చిన్న కుటుంబంలో జన్మించిన మూర్తి తన స్వయంకృషితో జీవితాన్ని నిర్మించుకున్నాడు. స్నేహానికి ప్రాణమిచ్చే మూర్తి మరణం పట్ల ఆత్మీయులు హృదయపూర్వక సంతాపం ప్రకటిస్తున్నారు. పార్టీలకు అతీతంగా వ్యక్తిగత స్నేహాలకు ప్రాముఖ్యతను ఇచ్చే మూర్తి మెట్టుపల్లి లో తొలితరం రక్తదాతగా పేరు సంపాదించుకున్నాడు. రక్తదానం అంటే తెలియని రోజుల్లో అవసరమున్న పేషంట్లకు తను స్వయంగా రక్త దానం చేసి, ఇతరులను కూడా ప్రోత్సహించి రక్త దానాన్ని ఒక సామాజిక కార్యంగా, ఒక ఉద్యమంగా మలచిన వ్యక్తి మూర్తి. మెట్టుపల్లి తన సొంత గ్రామంగా నివాసం ఏర్పరచుకున్నప్పటికీ, గత రెండు దశాబ్దాలకు పైగా హైదరాబాదులో తన కుటుంబంతో నివాసముంటున్నాడు. శ్రీ మూర్తి మరణం పట్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిజెపి నాయకులతో పాటు రాష్ట్ర బీజేపీ నాయకులు సంతాపం ప్రకటించారు. మూర్తి మరణ విషయము ఆలస్యంగా తెలుసుకున్న నాయకులు మూర్తి కుటుంబాన్ని పరామర్శించడానికి కదలి వస్తున్నారు. శ్రీ మ్యాకల మూర్తి మరణం పట్ల పెద్దపెల్లి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర బిజెపి నాయకుడు శ్రీ గుజ్జుల రామకృష్ణారెడ్డి మరియు జగిత్యాల కు చెందిన ప్రముఖ న్యాయవాది శ్రీ రాచకొండ శ్రీరాములు తోపాటు మూర్తి తో వ్యక్తిగత పరిచయమున్న అనుబంధం ఉన్న నాయకులు సంతాపాన్ని ప్రకటించారు.

## బాధిత కుటుంబానికి భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం కరపత్రం ప్రతినిధి:**
ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సెక్షన్ సూపరిండెంట్ గా భాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల మరణించిన యండీ. హనీఫ్ కుటుంబ సభ్యులకు రూ. 14,98,610/- భద్రత ఎక్స్గ్రేసియా చెక్కు ను మంగళవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

## కార్మికుల అండ ఎర్రజెండా...


- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి

**ఖమ్మం రూరల్ కరపత్రం ప్రతినిధి:**
చికాగో నగరంలో చెందిన నెత్తుటిలో తడిసిన ఎర్రగుడ్డ సాక్షిగా కార్మికులకు అండగా నిలుస్తుంది ఎర్ర జెండా నేనని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలంలోని ఆరె కోడు గ్రామంలో మే డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటుచేసిన అరుణ పతాకాన్ని వెంకటరెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు... 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ (భారత కమ్యూనిస్టు) అన్నారు. నాటి నుంచి నేటి వరకు నిస్వార్థంగా ప్రజల పక్షాన నిలుస్తున్నట్లు తెలిపారు. శ్రమ దోపిడీకి ఎదురెడ్డి నిలిచి అనేక కార్మిక హక్కులు సాధించడంలో ఎర్రజెండా కీలక భూమిక పోషించిందన్నారు. కానీ నేటి ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్పొరేట్ విధానాలతో కార్మికుల హక్కులు కాలరాసే కుట్ర జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో నాడు ఏ విధంగానైతే ఎర్ర జెండా అండగా నిలిచిందో మరలా ఆ జెండా రెపరెపలాడాలని ప్రజలు భావిస్తున్నట్లు తెలిపారు. ఇది సిపిఐ పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసంతో కలిగిందన్నారు. కావున కామ్రేడ్స్ ప్రజల పక్షాన పోరాడుతూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మాజీ ఎంపీపీలు పగిళ్ల వీరభద్రం, ఆరంపుల సైదులు, సిపిఐ మండల నాయకులు వెంపటి సురేందర్, గ్రామ నాయకులు ఆరంపుల కొరివి వీరన్న, కొలిచలం శ్రీను, ఉప్పుగుండల వెంకటేశ్వర్లు, కొల్లి సురేష్, గుర్రం ఉప్పలయ్య, సిలివేరు సత్యనారాయణ, తోటి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# మే 20 దేశవ్యాపిత కార్మిక సంఘాల సమ్మె, ఆశ వర్కర్ల సమ్మె నోటీసు

**ఖమ్మం కరపత్రం ప్రతినిధి:**
సిఐటియు నాలుగు కార్మిక కోడులను రద్దు చేయాలని ఆశ వర్కర్లకు కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా 50 లక్షల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20వ తారీకున జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె సందర్భంగా తెలంగాణ ఆశా కార్యకర్తల యూనియన్ సిఐటియు ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఎం వెంకటాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారునికి సమ్మె నోటీసు



ఇచ్చారు.
ఈ సందర్భంగా జరిగిన జనరల్ బాడీ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళపల్లి మోహన్ రావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత స్కీమ్ వర్కర్లతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని కనీస వేతనాలు అమలు చేయడం లేదని కార్మికులుగా గుర్తించడం లేదని ఈ డిమాండ్స్ తో పాటుగా కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడలుగా తీసుకొచ్చేటువంటి వాటి రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20వ తారీకు జరుగుతున్న దేశవ్యాపిత సమ్మెలో ఆశ వర్కర్లు స్కీమ్ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మండలంలో గ్రానైట్ రైస్ మిల్లులు తదితర పరిశ్రమలలో మంగళవారం సమ్మె నోటీసులు అందజేశారు.

# రామగుండంలో "ఫైనాన్స్" రాజులదే హవా

- రెక్కాడితే డొక్కాడని వారిపైనే వీరి ప్రతాపం
- గిరి గిరి పేరిట రుణగ్రస్తుల నడ్డివిరుస్తున్న వడ్డీ వ్యాపారస్తులు
- బ్యాంక్ పాస్ బుక్ లు, ఎటిఎం కార్డులు దగ్గర పెట్టుకోని అప్పులిస్తున్న వైనం
- గతంలో కొరడా ఝులిపిన సిపీ సత్యనారాయణ
- అధికారులు ఫోకస్ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది

కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఫైనాన్స్ ఇచ్చే రాజులదే హవా ఇక్కడ కొనసాగుతోంది. మాంచేస్టర్ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన ఈ ప్రాంతంలో అనేక ప్రాంతాల వారు ఇక్కడ నివాసం ఉండడం జరుగుతుంది. ఒకప్పుడు జనగామ ప్రాంతంగా పరిడవిల్లిన ఈ ప్రాంతం బొగ్గు గనులు ఏర్పడడంతో గోదావరిఖని పట్టణంగా మారింది. దానికి తోడు ఎన్టిపిసి సంస్థ, ఒకప్పుడు ఎఫ్సిఐ ఇప్పుడు అర్ఎఫ్సిఎల్,



బసంత్ నగర్ లో ప్రయివేట్ సిమెంట్ కంపెనీ ఉండటంతో అటు కార్మికులు ఇటు వారిపై ఆధారపడి చిన్న చితక వ్యాపారాలు చేసుకునేవారితో ఈ ప్రాంతం ఎప్పుడు సందడిగా ఉంటుంది. మనీ మేక్ మెనీ థింగ్స్ అన్న చందంగా ఇక్కడ కోటీశ్వరుల నుండి ఏరోజు కూలి చేసుకొని ఆరోజు తమ దిన సరుకులు తెచ్చుకుని జీవించేవారు కూడా ఇక్కడ నివసిస్తూ ఉంటారు. దినసరి కూలీలు, ఆటో డ్రైవర్లు, టాక్సీ డ్రైవర్లు, వ్యాన్ డ్రైవర్లు, చిన్నచిన్న మిర్చి బండ్లు, టి కోట్లు, టిఫిన్ సెంటర్లు, తోపుడు బండ్ల మీద పనులు అమ్ముకునేవారు. కూరగాయల మార్కెట్లో కూరగాయలు విక్రయించే వారు కూడా తమ అవసరాల నిమిత్తం ఇక్కడ ఎవరిదో ఒకరి దగ్గర అప్పు కోసం చేయి చాపే పరిస్థితి నెలకొంది. ఇదే అదనుగా కొంతమంది వడ్డీ వ్యాపారస్తులు పుట్టగొడుగుల్లాగా వెలిశారు. దీనికి తోడు రిజిస్టరు ఫైనాన్స్ కంపెనీలు చిట్ ఫండ్ వ్యాపారులు కూడా ఇక్కడ ఆర్థిక లావాదేవీలను కొనసాగిస్తూ ఉంటారు. ముఖ్యంగా గోదావరిఖని పట్టణంలోని లక్ష్మీ నగర్ లో రోజుకు లక్షలాది రూపాయల విలువ చేసే గిరి గిరి మార్కెట్ జరుగుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. తెల్లచొక్కా ధరించడం టిప్ టాప్ గా తయారై సాయంత్రం వేళలో లక్ష్మీ నగర్ లోని ప్రతి ఒక్క షాపు తిరుగుతూ దర్జాగా చిన్న నోట్ బుక్, జేబులో పెన్ను, పెట్టుకుని దర్జాగా గిరి గిరి వడ్డీ వసూలు చేస్తూ ఉంటారు. ఆరోజు గిరాకీ అయిన కాకపోయినా గల్ల గురివిలో ఉన్న లేకపోయినా అప్పు చేసిన సరే ఈ వ్యాపారస్తునికి కంపల్సరిగా ఈ వాటిని వారు చెల్లించాల్సి ఉంటుంది. ఈ వ్యాపారస్తులు బారువడ్డీ కంటే మించి చక్రవడ్డీ లెక్క వడ్డీలను పెంచుతూ పోతూ ఉన్న వారి అవసర నిమిత్తం తీసుకోకతప్పక ఆవేదన వ్యక్తం చేస్తూ కాలం వెళ్లబుచ్చుతూ ఉంటారు. దాదాపుకు ఒక వ్యక్తికి ఓ వడ్డీ ఒక వెయ్యి రూపాయల అప్పు ఇవ్వాల్సి ఉంటే ముందే ఒక వంద రూపాయలు కట్ చేసుకొని తొమ్మిది వందల రూపాయలు ఇవ్వడం మళ్ళి వసూలు చేసేటప్పుడు ఒక వెయ్యి రూపాయలు వసూలు చేస్తు అప్పు తీసుకున్న వారిని జలగలాగా పీడిస్తూ ఉంటారు. ఈ వ్యాపారం ఏమైనా చట్టబద్ధం అంటే అది కూడా కాదు. అయినా వారికి ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా వారి వ్యాపారాన్ని కొనసాగిస్తూ ఉంటారు. గతంలో ఉన్న సిపి సత్యనారాయణ ఈ ఫైనాన్స్ వడ్డీ వ్యాపారస్తులపై కొరడా ఝులిపించారు. ప్రస్తుతం ఈ వ్యాపారులపై ఎవరు చర్యలు తీసుకోవడానికి ముందుకు రావడం లేదన్నా ఆరోపణలు కూడా వినవస్తున్నాయి. అవసరం ఉంటే అప్పు తీసుకోవడం పరిపాటిగా మారిన ఈ తరుణంలో వడ్డీ కోసం కూడా మళ్లీ అప్పు చేయాల్సిన పరిస్థితులు నెలకొంటూ ఉన్నాయి. ఈ వడ్డీ వ్యాపారస్తులకు రాజకీయ అండ దండలు కూడా ఉన్నాయన్న ఆరోపణలు ఇక్కడ వస్తూ ఉన్నాయి. దానికి తోడు ఈ వడ్డీ వ్యాపారస్తులు కొంతమంది యువకులను పెంచి పోషిస్తూ ఉంటారు. ఎవరైనా వడ్డీని ఇవ్వడానికి గాని తమ అప్పును ఎగ్గొట్టడానికి కానీ ప్రయత్నిస్తున్నట్లు వారికి అనిపించిన వెంటనే ఈ యువకులను పంపించడం వారు వారిని బెదిరించి నానా హంగామా సృష్టించడం ఇక్కడ నిత్యకృత్యంగా జరుగుతోంది. ఇదిలా ఉండగా కొంతమంది సింగరేణి కార్మికులు కూడా తప్పనిసరి పరిస్థితుల్లో తమ అవసరాల కోసం ఇక్కడ అప్పులను చేయాల్సిన అగత్యం ఏర్పడుతుంది. దాంతో వడ్డీ వ్యాపారస్తులు సింగరేణి కార్మికుల దగ్గర ఉన్న బ్యాంకు పాస్బుక్లను ఏటీఎంలో తమ దగ్గర కుదవ పెట్టుకొని రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఫైనాన్స్ ఇచ్చే రాజులదే హవా ఇక్కడ కొనసాగుతోంది. ఈ వడ్డీ వ్యాపారస్తులే రాను రాను రాజకీయ వ్యాపారులుగా మారడంతో వడ్డీ వ్యాపార సామ్రాజ్యాన్ని వేలెత్తి చూపే నాదులు ఇక్కడ కరువయ్యారన్న ఆరోపణలు వెలివిరుస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ వడ్డీ వ్యాపారస్తుల ఆగడాలపై ఫోకస్ పెట్టి అరికట్టాలని సామాజిక వేత్తలు కోరుతున్నారు.గతంలో ఐస్క్రీమ్ అమ్మి.. నేడు కోట్ల రూపాయల వడ్డీ వ్యాపారిగా.. మరో సంచికలో కథనం...

# ప్లాంటేషన్ డ్రైవ్‌ను ప్రారంభించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి

తెలంగాణ యాష్ పాండ్ సమీపంలో గ్రీన్ బెల్ట్ అభివృద్ధి కోసం ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణలో ప్లాంటేషన్ డ్రైవ్ ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత మంగళవారం ప్లాంటేషన్ డ్రైవ్‌ను ప్రారంభించారు. ఆయనతో పాటు రామగుండం జీఎం ఓ అండ్ ఎం త్రిపాఠి, తెలంగాణ జీఎం ఓ అండ్ ఎం, ముకుల్ రాయ్, జీఎం (ఆపరేషన్) సింఘా రాయ్ హెచ్ఆర్ (ఆర్ అండ్ టీ) హెడ్ బిజోయ్ కుమార్ సిక్దార్, ఎన్టీపీసీ ఆర్ అండ్ టీ, టీఎఫ్డీసీఎల్ బృందం నుండి ఇతర అధికారులు ఉన్నారు. ఎన్టీపీసీ ఆర్ అండ్ టీ చేసిన ఈ ప్రయత్నాలు పర్యావరణ సమతుల్యతను మెరుగుపరచడం, కార్బన్ సీక్వెస్ట్రేషన్‌ను పెంచడం, పరిసర ప్రాంతంలో, చుట్టుపక్కల జీవవైవిధ్యాన్ని పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఎన్టీపీసీ దాని



విద్యుత్ ప్లాంట్ల చుట్టూ అటవీకరణ, కార్బన్ సింక్‌ల సృష్టిపై దృష్టి సారించి, ప్లాంటేషన్ చొరవలలో చురుకుగా నిమగ్నమై ఉంది. ప్లాంట్ ప్రాంగణంలో, చుట్టుపక్కల గ్రీన్‌బెల్ట్‌ను అభివృద్ధి చేయడానికి ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ ప్రారంభం నుండి విస్తృతమైన ప్లాంటేషన్ డ్రైవ్‌లను చేపట్టింది. స్థిరమైన అభివృద్ధికి తన నిరంతర నిబద్ధతలో భాగంగా ఎన్టీపీసీ తెలంగాణ ఉప్పు నేల, అసమాన భూభాగంతో ప్రభావితమైన భూమిలో మొక్కల పెంపకం కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇది గతంలో మొక్కల పెరుగుదలకు ఆటంకం కలిగించింది. తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ (టీఎఫ్డీసీఎల్) సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు, ఇది గ్రీన్ బెల్ట్ అభివృద్ధి కోసం తెలంగాణ ప్లాంట్ యాష్ చెరువు సమీపంలో భూమిని చదును చేయడం మరియు స్థల సంసిద్ధతను చేపట్టింది. జిప్సం మరియు ఎరువును ఉపయోగించి మంచి భూమి పొరలు వేయడం, నేల కండిషనింగ్ ద్వారా భూమిని నాటడానికి సిద్ధం చేశారు. 33 ఎకరాల్లో వివిధ రకాల స్థానిక జాతులకు చెందిన 33,000 మొక్కలను నాటడానికి ఎన్టీపీసీ తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ (టీఎఫ్డీసీఎల్) కు బాధ్యత అప్పగించింది.

# శ్రీ కోదండ రామ మందిరం అభివృద్ధికి కృషి చేస్తాం...



సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ శ్రీ కోదండ రామాలయం అభివృద్ధికి తోడ్పాటును అందిస్తామని మాజీ మంత్రి,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆలయ అభివృద్ధి కొరకు 10 లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. శ్రీ రామ మందిరం కమిటీ సభ్యులు నిర్మించిన వసతి గృహాలను మంగళవారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సందర్శించి, ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన రెండు అదనపు గదులను పూజ కార్యక్రమాలు చేసి ప్రారంభించారు. ముందుగా శ్రీ రామ మందిరంలో సీతా రాముల వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, ఏసీపీ శ్రీనివాస్, తహసీల్దార్ విఠల్, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, నాయకులు బిల్లా రామ్మోహన్, తూము శరత్ రెడ్డి, దామోదర్, నరేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మీర్ నజీర్ అలీ, ఆలయ కమిటీ ప్రతినిధులు వెంకటేశ్వర శర్మ, లక్ష్మణ్ గుప్తా, శంకర్ రామరాజు, గజానంద్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అధ్యక్షులుగా... నూతన కమిటీ (మెడికల్ అండ్ హెల్త్)

కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర స్టాటిస్టికల్ అసోసియేషన్ (మెడికల్ & హెల్త్ డిపార్ట్మెంట్) నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులుగా శ్రీ. %B.P%. ఆనంద్ కుమార్, ప్రధాన కార్యదర్శి కె. పీటర్ సన్ , కోశాధికారి శ్రీ. కొంపెల్లి మత్స్యగిరి ,రాష్ట్ర లైజనింగ్ ఆఫీసర్లుగా శ్రీ.టీ. రాజ్ కుమార్ , శ్రీ. కోటేశ్వరరావులుగా, అదేవిధంగా ఉపాధ్యక్షులు కే. మల్లికార్జునరావు, శ్రీమతి. సబితవేనిగా, మహేశ్, రఫ్ఫత్ సుల్తానా, శ్రీనివాస్ బాజీలుగా, జాయింట్ సెక్రెటరీలుగా డానియల్ సుకుమార్, శ్రీనివాస్,. శివ కుమార్లుగా రాష్ట్ర లో ఉన్న ఒకటి నుండి ఏడు జోన్ల ఇంచార్జీలను, కార్యవర్గ సభ్యులుగా సంజయ్, తిరుమల్రెడ్డి, శివకుమార్, మహేష్, భాస్కర్,. కె. శ్రీనివాస్, మొషిం, సంజయ్ కుమార్, లక్ష్మీనర్సయ్యాలుగా పూర్తి స్థాయిలో రాష్ట్ర కమిటీని




ఎన్నుకోవడం జరిగింది,

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ.B.P. ఆనంద్ కుమార్ మాట్లాడుతూ స్టాటిస్టికల్ అసోసియేషన్ లో ఉన్న సిబ్బంది సమస్యలు పరిష్కరిస్తానని, ఉన్నత అధికారుల దృష్టి కి తీసుకెళ్లి, ప్రమోషన్స్ ఇప్పిస్తామని చెప్పడం జరిగింది,. అనంతరం తెలంగాణ రాష్ట్ర




డైరెక్టర్ ఆఫ్ హెల్త్ గౌ. శ్రీ. డా. రవీందర్ నాయక్ , కలిసి మర్యాదా పూర్వకంగా కలిసి, అసోసియేషన్ సమస్యల గురించి విజ్ఞప్తి చేస్తూ,సన్మానించడం జరిగింది . అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దొంచంద గ్రామానికి చెందిన మహిళ అదృశ్యం

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

మండలంలోని దొంచంద గ్రామానికి చెందిన గోలి అంకిత(24)అనే మహిళ ఈ నేల 5వ తేదీ నుండి కనబడుట లేదని ఏర్గట్ల ఎస్సై బి.రాము మంగళవారం వారం తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం,దొంచంద గ్రామానికి చెందిన గోలి అంకిత ఈ నేల ఐదవ తేది సాయంత్రం షాప్ కి వెళ్లి వస్తానని చెప్పి తిరిగి రాలేదని,తన ఆచూకీ దొరకటం లేదని అంకిత భర్త నరేష్ పిర్యాదు లో తెలిపారని,కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

# పదిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి



ఇటీవల వెలువడిన పదవ తరగతి పరీక్ష పలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం,స్థానిక విడిసి సభ్యులు శాలువాలతో మంగళవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ జావీద్ మాట్లాడుతూ,తమ పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే గాకుండా తమ విద్యార్థులు కూల్సన్ భీ 538, 526 కొండూరు సుశాంత్ 526 మార్కులు సాధించి పాఠశాల పేరు నిలిచేలా చేసారని అన్నారు.విద్యార్థుల విజయాల వెనక ఉపాధ్యాయుల అంకితభావం,నిబద్దత,విద్యార్థుల నిరంతర కృషి పాఠశాల స్థాయిని మరింతగా పెంచాయన్నారు.ప్రతి విద్యార్థి ఇలాగే చదువు ల్లో ప్రతిభ కనబరుస్తూ,బాగా చదివి ఉన్నత స్థాయి కి ఏదిగి,తల్లి దండ్రులకు,పాఠశాలకు,గ్రామం,ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ జావీద్,విడిసి పెద్దలు అంబటి రాజేశ్వర్,నర్ర అశోక్,పిఆర్టియు మండల అధ్యక్షులు కృష్ణ ప్రసాద్,ఉపాధ్యాయులు సుధాకర్,నవీన్,భూపతి,పాల్గొన్నారు.

# ఎంఎల్ హెచ్ పిలకు బ్రిడ్జి కోర్సు ప్రారంభం

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలో నూతనంగా నియామకం జరిగిన ఎం ఎల్ హెచ్ పిలకు మూడు నెలల బ్రిడ్జి కోర్సును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.రాజశ్రీ మంగళవారం ప్రారంభించారు.ఆయుష్మాన్ ఆరోగ్య లో పనిచేస్తున్న ఎమ్ ఎల్ హెచ్ పి లకు వివిధ జాతియ ఆరోగ్య కార్యక్రమాలు,మాతా శిశు సంరక్షణ,జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం,ప్రజారోగ్యం కుటుంబ సంక్షేమం,జీవనశైలి వ్యాధులు,ప్రజారోగ్య పరిరక్షణ,ఆరోగ్య కార్యక్రమాల ఆన్ లైన్ ఎంట్రీ,పిసిపిఎన్డిటి,జాతీయ ఆరోగ్య మిషన్ అంశాలపై మూడు నెలలు శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందని ఈ శిక్షణలో ఉమ్మడి జిల్లాకు చెందిన నిజామాబాద్,కామారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న ఎమ్మెల్ హెచ్ పి లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించబడునని కావున ఎంపిక చేయబడిన అందరూ ఏం ఎల్ హెచ్ పి లు క్రమం తప్పకుండా హాజరై వివిధ ఆరోగ్య అంశాల్లో నైపుణ్యత సాధించి ప్రజారోగ్య పరిరక్షణకు సిద్ధం కావాలని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ డాక్టర్ రాజు,డిహెచ్ఈ వేణుగోపాల్ పాల్గొన్నారు.